క్లుప్తంగా

సేవాదళ్ మండల కన్వీనర్‌గా మురళీరెడ్డి



సాయిమురళీరెడ్డిని అభినందిస్తున్న ఎమ్మెల్యే రంగనాథరాజు

పెనుమంట్ర: వైఎస్సార్ సేవాదళ్ మండల కన్వీనర్‌గా పెనుమంట్ర మండలం జుత్తిగ గ్రామానికి చెందిన గుడిమెట్ల సాయిమురళీ రెడ్డిని నియమిస్తూ పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది. వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి యువజన నాయకుడిగా ఉన్న మురళీరెడ్డి, పెనుగొండ ఏఎంసీ ఉపాధ్యక్షుడిగా పని చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆశయాలు, ఆదేశాలకు అనుగుణంగా మండల పార్టీని మరింత పటిష్టం చేయడానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి కృషిచేస్తానని మురళీరెడ్డి అన్నారు. ఈసందర్భంగా మాజీ మంత్రి శ్రీ రంగనాథరాజు మురళీరెడ్డిని అభినందించారు.

సంఘాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

నరసాపురం: భవన నిర్మాణ కార్మికులు తమ తమ సంఘాలను రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని నరసాపురం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కామన బుజ్జి సూచించారు. పట్టణంలోని క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్ హాల్లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు అర్హత పొందాలంటే సంఘాల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. కాలపరిమితి ముగిస్తే రెన్యువల్ చేయించుకోవాలని చెప్పారు. భవన నిర్మాణ, ఇతర నిర్మాణ రంగ కార్మికులు ఈ విషయంలో అశ్రద్ధ చేయకూడదని చెప్పారు. న్యాయ సహాయం కావాలంటే మండల న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా పొందవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉచిత న్యాయవాదులు నారిన శ్రీనివాసరావు, ఇంజేటి జాన్‌కెనడీ, వై.దేవేంద్రఫణికర్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ కేబీఆర్ శర్మ పాల్గొన్నారు.

సేవలపై అవగాహన కల్పించాలి

మొగల్తూరు: సచివాలయాల్లో సుమారు 543 సేవలు అందిస్తున్నామని వాటిపై ప్రజలపై అవగాహన కల్పించాలని జిల్లా గ్రామ,వార్డు సచివాలయాల పర్యవేక్షణ అధికారి కేసీహెచ్ అప్పారావు సూచించారు. శనివారం మండలంలోని పాతపాడు, కొత్తోట, పాతపాడు, మొగల్తూరులోని 3వ సచివాలయాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ కల్యాణమస్తు పథకంపై అవగాహన కల్పించి అర్హులైన వారు దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు. ఆధార్ సర్వీస్ సెంటర్‌లో డెమోగ్రాఫిక్, బయోమెట్రిక్ సేవలను ప్రజలకు అందించాలన్నారు. మహిళా పోలీస్, ఏఎన్ఎం, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లకు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీడీఓ ఆర్‌సీ ఆనంద కుమార్, ఈఓపీఆర్డీ నవీన్ కిరణ్ తదితరులున్నారు.

ఉద్యోగులు వారధిలా పని చేయాలి



ఏపీఈపీడీసీఎల్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘ డైరీని ఆవిష్కరిస్తున్న చెల్లెం ఆనందప్రకాష్

పాలకొల్లు అర్బన్: ప్రభుత్వానికి, ప్రజలకు ఉద్యోగులు వారధిలా పనిచేసి మంచి పేరు తీసుకురావాలని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్ అన్నారు. పాలకొల్లు యాళ్లవానిగరువులో శనివారం ఏపీఈపీడీసీఎల్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల నరసాపురం డివిజన్ ఆధ్వర్యంలో 2023 సంవత్సర సంఘ డైరీని ఆనందప్రకాష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, రాయితీలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ రాయితీలను వివరించి ప్రతీ ఒక్కరికీ న్యాయం జరిగేలా చూడాలన్నారు. సంఘ జిల్లా కార్యదర్శి నీతిపూడి వెంకట్రావు, డివిజన్ అధ్యక్షుడు ఎం రాజు, సంఘ నాయకులు కె సూరయ్య, కనకరత్నం, దానయ్య, కె సహదేవుడు, కె నాని, సతీష్, శంకరం పాల్గొన్నారు.

రాజుల్లంకలో చురుగ్గా రోడ్డు నిర్మాణం

నరసాపురం రూరల్: మండలంలోని రాజుల్లంక మైనర్ పంచాయతీ పరిధిలో కలువగట్టున చేపట్టిన సిమ్మెంటు రోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ చీఫ్‌విప్, స్థానిక ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజును ప్రజలు రోడ్డు నిర్మించాలని కోరారు. ఇటీవల గడపగడపకూ నిధులను ప్రభుత్వం మంజూరు చేయడంతో ఎమ్మెల్యే స్పందించి 300 మీటర్ల రోడ్డు నిర్మాణానికి అవసరమైన రూ.12లక్షలు మంజూరు చేసినట్లు సర్పంచ్ వేగేశ్న సీతారామరాజు, మాజీ సర్పంచ్, లక్ష్మణేశ్వరం శ్రీదుర్గా లక్ష్మణేశ్వరం దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కంకటాల పెద్దిరాజు తెలిపారు. ఈ పనులు పూర్తయితే వేములదీవి చానల్‌కు అవతలివైపున నివసిస్తున్న ప్రజలకు మౌలిక సదుపాయం ఏర్పడినట్లు అవుతోంది. ఈ పనులను పీఆర్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఏఈ నాగేశ్వరరావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ కోలపర్తి రాజ్‌కుమార్‌లు పర్యవేక్షిస్తున్నారు.

పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు



బ్రాహ్మణచెర్వు రాజన్న రంగరాజు కాలనీలో మహిళలతో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పెనుమంట్ర: అర్హతగల పేదలందరికీ సొంత ఇంటి కలను నెరవేర్చాలన్నదే సీఎం జగన్మోహన్‌రెడ్డి లక్ష్యంగా పెట్టుకున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శనివారం పెనుమంట్ర గ్రామపంచాయతీ పరిధిలోని బ్రాహ్మణ చెరు ఇందిరమ్మ కాలనీ, రాజన్న రంగరాజు నగర్, ఎస్సీబీసీ కాలనీల్లో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లిన రంగనాథరాజు ఇప్పటికే గ్రామంలో సుమారు 700 మందికి పైగా ఇంటి స్థల పట్టాలు ఇచ్చామని, ఇంకా అర్హత ఉన్న వారికి కూడా గుర్తించి, స్థల పట్టాలు, గృహనిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామంలో బొంతునాగమణి అనే వికలాంగురాలు తమకు గతంలో ఇంటి పట్టా ఇచ్చారని, అందులో గృహం నిర్మించి ఇవ్వాలని కోరారు. గుత్తుల అనంతలక్ష్మి అనే మహిళ తనకు అన్ని అర్హతలు ఉన్నాయని, ఇంటి పట్టా రాలేదని ఆమె ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో స్పందించిన ఆయన నాగమణికి ఇల్లు, అనంతలక్ష్మికి పట్టా మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా రాజన్న రంగరాజు నగర్‌లో రోడ్లు నిర్మించాలని కాలనీవాసులు కోరడంతో వెంటనే సమావేశం ఏర్పాటు చేసి, రోడ్లు, డ్రెయిన్‌లు నిర్మాణాలను తక్షణమే పనులు ప్రారంభిస్తామని కొద్దిరోజుల పాటు వాడకం నీటిని తగ్గించుకుని డ్రెయిన్‌లు, రోడ్లు బురద కాకుండా చూడాలని కాలనీ మహిళలను కోరారు. రేపటి నుంచే నిర్మాణ పనులు చేపడతారని ఆయన మహిళలకు హామీ ఇచ్చారు. ఆయన వెంట ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, పెనుగొండ ఏఎంసీ చైర్‌పర్సన్ వెలగల వెంకటరమణ, సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక, ఉప సర్పంచ్ భూపతిరాజు శ్రీనివాసరాజు, వివిధ గ్రామాల ఎంపీటీసీ సభ్యులు గండి రామారావు, చింతపల్లి మంగాదేవి, పెనుగొండ లక్ష్మి, కర్రి అనురాధ, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ కన్వీనర్ గూడూరి దేవేంద్రుడు, యూత్ కమిటీ అధ్యక్షుడు కీర్తి కనకయ్య, గ్రామ కమిటీ అధ్యక్షుడు తేతలి సుధీర్‌రెడ్డి, సత్తి వెంకట రామకృష్ణారెడ్డి(బంకురాము), కొవ్వూరి నాగరాజా మోహన్‌రెడ్డి, కోటే శ్రీను, జొన్న నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

అంజలి పాఠశాలకు కంప్యూటర్ల బహూకరణ



అంజలి పాఠశాలలో కంప్యూటర్లు అందిస్తున్న దృశ్యం

పాలకొల్లు సెంట్రల్: స్థానిక అంజలి మానసిక వికలాంగుల పాఠశాలకు సీనియర్ సాఫ్ట్‌వేర్ ప్రాజెక్ట్ మేనేజర్ బెజవాడ తులసిరావు రెండు కంప్యూటర్లను అందజేశారు. శనివారం అంజలి పాఠశాల సిబ్బందికి కంప్యూటర్లను అందజేసిన తులసిరావు మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్‌లో టెక్నాలజీని అందిపుచ్చుకుని మరింత ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీవీడీ అంజలి దేవి, జీవీఎస్‌వీఆర్‌ఎం పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవానీప్రసాద్, ఎంఈవో కార్యాలయ కోఆర్డినేటర్ తోకల జనార్ధన్, సాయి సూర్యనారాయణ, సత్యనారాయణ, ఎం.సందీప్ తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలు వేగంగా ప్రారంభించాలి



జగనన్న కాలనీలో లబ్ధిదారులతో మాట్లాడుతున్న గృహనిర్మాణ రాష్ట్ర డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు



శేరేపాలెంలో జగనన్న లేఅవుట్‌ను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారిణి విజయలక్ష్మి

యలమంచిలి: జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన ప్రారంభించాలని గృహ నిర్మాణ రాష్ట్ర డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు కోరారు. కలగంపూడి గ్రామంలోని జగనన్న కాలనీలో లబ్ధిదారులతో శనివారం ఆయన మాట్లాడారు. జగనన్న కాలనీల్లో స్థలపూడిక జరిగి రోడ్లు, విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించినా ఇళ్ల నిర్మాణానికి లబ్ధిదారులు ముందుకు రాకపోవడానికి కారణాలు తెలుసుకోవడానికే వచ్చానని ఆయన లబ్ధిదారులకు చెప్పారు. లబ్ధిదారులకు ఇళ్లు నిర్మించుకునే సామర్థ్యం లేకపోతే కాంట్రాక్టర్‌ను చూసి మేమే ఇల్లు నిర్మించి ఇస్తామని ఆయన చెప్పారు. అందుకు లబ్ధిదారులు సిద్ధమైతే వెంటనే ఇళ్ల నిర్మాణం ప్రారంభిస్తామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పొత్తూరి బుచ్చిరాజు, వైఎస్సార్ సీపీ నాయకులు రంగరాజు, ఇలపకుర్తి నరసింహారావు, వినుకొండ చిన్న ఏనుగువానిలంక సర్పంచ్ ఈద ప్రమీల, రాయి సత్యనారాయణ హౌసింగ్ ఈఈ వారణాసి సుబ్రహ్మణ్య సిద్ధాంతి, ఎంపీడీఓ చివటం త్రిశూలపాణి, వైఎస్సార్ క్రాంతిపథం ఏపీఎం మళ్ల సోని హౌసింగ్, ఆర్‌డబ్ల్యుఎస్ వర్క్ ఇన్‌స్పెక్టర్స్ మత్తే బాబ్జి, కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంత చేయాలి

మొగల్తూరు: జగనన్న లేఅవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారిణి వి.విజయలక్ష్మి ఆదేశించారు. శనివారం హౌసింగ్ డే సందర్భంగా మండలంలోని శేరేపాలెం గ్రామంలోని లే అవుట్‌ను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. శేరేపాలెం గ్రామంలో 47 ఇళ్లు మంజూరు కాగా 30 మంది ఇళ్లు నిర్మించుకుంటున్నారని, మరో 7 మంది ఇంత వరకు నిర్మాణాలు చేపట్టలేదని, కొత్తపాలెం లే అవుట్‌లో 33 మంది లబ్ధిదారులకు కేవలం 5 మంది మాత్రమే నిర్మాణాలు చేపట్టారని హౌసింగ్ ఏఈ ఫణీంద్ర ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన ఆమె లబకధిదారులతో మాట్లాడుతూ లక్షలాది రూపాయలు వెచ్చించి స్థలాలు కొనుగోలు చేశామని, మౌలిక సదుపాయాలు కల్పించామని అయినా లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టేందుకు రాకపోవడానికి గల కారమేంటని ప్రశ్నించారు. త్వరలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆమె వెంట గ్రామ కార్యదర్శులు జయరాజు, సాయి మణికంత తదితరులున్నారు.

కార్పొరేషన్ చైర్మన్ల పదవీ కాలం పెంపుపై హర్షం



చీఫ్‌విప్ ప్రసాదరాజును కలసి కృతజ్ఞతలు తెలుపుతున్న ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న

నరసాపురం రూరల్: ఇటీవల పదవీకాలం ముగియడంతో తిరిగి మళ్లీ రాష్ట్ర ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పదవిని కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి పెండ్ర వీరన్న కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆయన చీఫ్‌విప్, ఎమ్మెల్యే ప్రసాదరాజును మర్యాదపూర్వకంగా కలసి శాలువకప్పి పూలబొకేను అందించి కృతజ్ఞతలు తెలియజేశారు.

పెనుగొండలో...

పెనుగొండ: కార్పొరేషన్ల పదవులు కొనసాగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో వైఎస్సార్ సీపీ పార్టీ నాయకులు హర్షం తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులతో శెట్టి బలిజ కార్పొరేషన్ డైరక్టర్‌గా మామిడిశెట్టి కృష్ణవేణి, కర్ణి కరికాల బత్తుల కార్పొరేషన్ డైరక్టర్‌గా అందే నాగబసవన్న, అగ్ని కుల కార్పొరేషన్ డైరక్టర్‌గా సంగాని దుర్గలు మరో ఏడాది పాటు కొనసాగనున్నారు. వీరి పునర్నియామకంపై ఆచంట మండలంలో పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి చెరకువాడ శ్రీరంగనాథరాజుకు డైరెక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

అన్ని వర్గాల ప్రజలకు, ప్రాంతాలకు సమన్యాయం



అలమూరులో ముస్లిం ప్రార్థనా మందిరాన్ని ప్రారంభించి, శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు

పెనుమంట్ర: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నివర్గాల ప్రజలకు, ప్రాంతాలకు సమన్యాయం చేస్తూ, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. శనివారం ఆలమూరు గ్రామంలో రూ.50 లక్షలతో నిర్మించిన వివిధ అభివృద్ధి పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రోడ్లు, డ్రెయినేజీలు అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో వచ్చిన సమస్యలను తక్షణం పరిష్కరిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎలక్ట్రికల్ సబ్‌స్టేషన్‌లో రూ.15 లక్షలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫీడర్‌ను గ్రామంలో జీజీఎం నిధులు రూ. 20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రెయిన్‌లను, రూ. 25 లక్షలతో నిర్మించిన ముస్లిం ప్రార్థనా మందిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఏపీఈపీడీసీఎల్ న్యూ ఇయర్ క్యాలండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పెన్మెత్స విశ్వనాథరాజు, ఎంపీపీ కర్రి వెంకటనారాయణరెడ్డి(వాసు), జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, సర్పంచ్ మేడపరెడ్డి వెంకటరమణ, ఎంపీటీసీ సభ్యురాలు పలివెల ఆశాలత, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్‌మస్తాన్, వైఎస్సార్ సీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు ద్వారంపూడి నారాయణరెడ్డి, గొట్టుముక్కల సత్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇలపకుర్రులో ఉచిత నేత్ర వైద్య శిబిరం

యలమంచిలి: మండలంలోని ఇలపకుర్రు గ్రామంలోని రామాలయం వద్ద ఆదివారం భీమవరం పట్టణానికి చెందిన రాధాకృష్ణ నేత్రాలయం వైద్యులతో ఉచిత నేత్ర వైద్యం శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ శిబిరం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహిస్తారు. శిబిరంలో తల నొప్పి, చత్వరము, మెడ నరాలు లాగడం, కంటి నుంచి నీరు కారడం, దురద, మంట, ఎరుపు బారడం, కళ్లు లాగడం, పార్శ్వపు నొప్పి, చూపు మందగించిన సమస్యలతో బాధపడుతున్న వారికి కంప్యూటర్ ద్వారా ఉచితంగా పరీక్షలు చేస్తారని నిర్వాహకులు పేర్కొన్నారు. కళ్లజోళ్లు అవసరమైన వారికి తక్కువ ధరకే కళ్ల జోళ్లు ఇస్తారు. కంటిలో శుక్లాలు ఉంటే ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించి కంప్యూటర్ ద్వారా తక్కువ ధరకే ఆపరేషన్ చేస్తారని వివరించారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ, ఈహెచ్ఎస్ కార్డులు ఉన్న వారికి ఉచితంగా వైద్యం అందిస్తారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేత బూరుగుపల్లి

యలమంచిలి: సంక్రాంతి సందర్భంగా గత పది రోజులుగా మేడపాడులో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌ను బూరుగుపల్లి జట్టు కైవసం చేసుకుంది. బూరుగుపలి, మేడపాడు జట్ల మధ్య శనివారం ఫైనల్ మ్యాచ్ జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేసిన మేడపాడు జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 99 పరుగులు చేసింది. అనంతరం బూరుగుపల్లి జట్టు 11.4 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయిన 102 పరుగులు సాధించి 5 వికెట్ల తేడాతో ట్రోఫీని కైవసం చేసుకుంది. విజేత బూరుగుపల్లి జట్టుకు మాజీ సర్పంచ్ ఓదూరి కృష్ణమూర్తి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు వెంకటేశ్వరరావు 15 వేలు నగదు, ట్రోఫీ అందజేశారు. రన్నరప్ మేడపాడు జట్టుకు గ్రామానికి చెందిన అడబాల సూర్యనారాయణ 10 వేలు నగదు, ట్రోఫీ అందజేశారు.

వెంకన్నకు ప్రత్యేక పూజలు



ప్రత్యేకాలంకరణలో వేములదీవి వెంకన్న

నరసాపురం రూరల్: మండలంలోని వేములదీవి కాపులకొడపలో వేంకటేశ్వర స్వామి వారిని శనివారం ప్రత్యేకంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీమాన్ పెద్దింటి అరుణ్ కుమారాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో భక్తులకు భారీ అన్నసమారాధనను నిర్వహించారు.

సీసీ రహదారుల నిర్మాణ పనుల పరిశీలన



జిన్నూరులో సీసీ రహదారి నిర్మాణ పనులు పరిశీలిస్తున్న సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి

పోడూరు: జిన్నూరు గ్రామంలో సీసీ రహదారుల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. జెడ్పీనిధులు, గడపగడపకు మన ప్రభుత్వం నిధులు కలిపి దాదాపుగా కోటి రూపాయల వ్యయంతో గ్రామంలో పెదపేట, సూర్యాకాలనీ, ఆంజనేయనగర్, నర్సరాజునగర్ తదితర ప్రాంతాల్లో సీసీ రహదారులు నిర్మిస్తున్నారు. నిర్మాణ పనులకు జెడ్పీ చైర్మన్, నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ ఇటీవలే నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పెదపేటలో సీసీ రహదారుల నిర్మాణ పనులను శనివారం సర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి పరిశీలించారు. గ్రామంలో సీసీ రహదారుల నిర్మాణానికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయడంపై సర్పంచ్ బేబీ మహాలక్ష్మి, సొసైటీ చైర్మన్ డీటీడీసీ బాబు, ఉపసర్పంచ్ దండు గోపాలకృష్ణంరాజు తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ జెడ్పీ చైర్మన్ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పనులు నాణ్యతా ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసేలా కృషి చేస్తున్నామని సర్పంచ్ బేబీ మహాలక్ష్మి తెలిపారు.

ఘనంగా రహదారి భద్రతా వారోత్సవాలు



హెల్మెట్‌లు ధరించిన వారికి చాక్లెట్లు ఇస్తున్న పెనుగొండ సీఐ జీవీవీ



పాలకొల్లు డ్రైవర్లకు కరపత్రాలను అందిస్తున్న మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం వెంకటేశ్వరరావు

పాలకొల్లు అర్బన్: వాహనాలను నిర్లక్ష్యంగా నడిపి ప్రమాదాలకు గురికావద్దని పాలకొల్లు ప్రాంతీయ రవాణాశాఖాధికారి ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా శనివారం పాలకొల్లు ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో రవాణా శాఖ ఉప కమిషనర్ టి.ఉమామహేశ్వరరావు ఆదేశాల మేరకు ఆటో డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్లకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణాలను సైతం కోల్పోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే వాహనాలను ఎప్పటికప్పుడు కండిషన్‌లో ఉంచుకోవాలన్నారు. అలాగే డ్రైవర్లు లైసెన్స్ విధిగా కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా రహదారి భద్రతపై ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను డ్రైవర్లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రవాణాశాఖ హెడ్‌కానిస్టేబుల్ పి.రామస్వామి, సీనియర్ అసిస్టెంట్ పి.దుర్గాప్రసాద్, సిబ్బంది ఎం.రమేష్ పాల్గొన్నారు.

పోలీసుల వినూత్న ప్రచారం

పెనుగొండ: వాహనదారుల భద్రత కోసం పెనుగొండ పోలీసులు వినూత్న ప్రచారానికి శ్రీకారం చుట్టారు. శనివారం పెనుగొండ కళాశాల కూడలిలో సీఐ జీవీవీ ఆధ్వర్యంలో ఎస్సై రమేష్‌లు హెల్మెట్ ధరించి వాహనాలు నడుతున్న వారిని ఆపి చాక్లెట్‌లు పంపిణీ చేసి అభినందనలు తెలిపారు. హెల్మెట్‌లు ధరించని వారిని నిలిపి భద్రతపై అవగాహన కల్పించారు. తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో అత్యధిక మరణాలు హెల్మెట్ ధరించకపోవడం వల్లే జరుగుతున్నాయని వివరించారు. ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రమాదాల నివారణకు సహకరించాలని కోరారు. ఏఎస్సై శ్రీధర్, గణేష్ పాల్గొన్నారు.